



# మనసులోమాట

KANCHARLA

నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

మంగళవారం 19 మే 2026 పేజీలు : 8


# సామాన్యుల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం

- గతంలో పెట్రోల్ బంక్ ల లొకేషన్ల వద్ద తీసుకున్న సెల్ఫీలు గుర్తున్నాయా లోకేష్ అంటూ సెటైర్లు వేసిన కాకాణి
- నేను విజనరీ సీఎం అని చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ధ్వజమెత్తిన కాకాణి
- ఒకే విడతలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై దాదాపు రూ. 3,391 కోట్ల భారీ భారాన్ని మోపిందని ఆవేదన వ్యక్తం చేసిన కాకాణి



**వెంకటాచలం (మనసులో మాట) మే 18:** ఆంధ్రప్రదేశ్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు సామాన్యుడి నడ్డి విరుస్తూ చుక్కలు చూపిస్తున్నాయని మాజీ మంత్రి వర్యులు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు "డా" కాకాణి గోవర్ధన్ రెడ్డి , పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచుకుంటూ పోతూ సామాన్యులపై మోయలేని భారం మోపుతున్న తీరును నిరసిస్తూ, మాజీ ముఖ్య మంత్రి వర్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, సోమవారం సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండల కేంద్రం, సర్వేపల్లి రోడ్డు నుండి ,నియోజకవర్గ పరిశీలకులు వీరి చలపతి తో కలిసి, ఎద్దుల బండి మీద తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టి తాసిల్దార్ కివినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా పలు పెట్రోల్ బంకుల వద్దకు వెళ్లి పెరిగిన ధరల బోర్డుల ముందు సెల్ఫీలు దిగి హంగామా చేశాడన్నారు.ఇప్పుడు దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఆంధ్ర రాష్ట్రం లో పెట్రోల్, డీజిల్ ధరలు ఎక్కువ గా ఉన్నాయనీ తెలిపారు .లోకేష్, తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ధరలను నియంత్రించి, తగ్గిస్తామని మేనిఫెస్టోలో కూడా పొందుపరిచాడనీ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలకు సంబంధించి రేట్లు పెంచిన నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన వంతుగా వ్యాట్ తగ్గించాల్సింది పోయి, మరింత భారాన్ని ప్రజలపై మోపిందన్నారు .

రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్ లో మినహాయింపు ఇవ్వకుండా అదనంగా వసూలు చేసే 4 ,రూపాయలలో ఎలాంటి రాయితీ ఇవ్వకుండా రోడ్ సెస్ కింద వసూలు చేస్తున్న రూపాయిని కూడా తగ్గించకుండా, ఇదంతా "మా పరిధిలో లేదు" అంటూ ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందన్నారు . ఒకే విడతలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై దాదాపు రూ. 3,391 కోట్ల భారీ భారాన్ని మోపిందన్నారు . నాకు విజన్ ఉంది, పెద్ద దూరదృష్టి ఉంది అని తనకు తానుగా డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు నాయుడు - మిగతా వార్త 2లో



## అబద్దాన్ని అనర్గళంగా చెప్పడంలో కాకాని దిట్ట

వెంకటాచలం ( మనసులో మాట) మే 18:అబద్దాలను అనర్గళంగా చెప్పడంలో మాజీ మంత్రి, వైసిపి ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి దిట్ట అని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తెలిపారు. సోమవారం పార్టీ మండల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ అవినీతి లో కూరుకుపోయిన కాకాని గోవర్ధన్ రెడ్డికి సర్వే సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేస్తున్న పనులన్నీ అవినీతిగా కనిపించడం బాధాకరమన్నారు. మూడు ఏళ్ల క్రితం నుండి కృష్ణపట్నం కెనాల్ పట్టించుకోకపోవడంతో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక టెండర్లు పిలిపించి దానిని పూడిక తీయించడం జరిగిందన్నారు. సాగునీటి కాలువల్లో నీరు పారినంత సేపు నీళ్లు బాగానే వస్తుంటాయని సాగు సీజన్ అయిపోయాక కాలువల్లో నీళ్లు లేనందువల్ల గడ్డి గుర్రపు డెక్క - మిగతా వార్త 2లో



## ఆర్టీసీ ప్రైవేటీకరణ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం

**వైసిపి ఎస్ ఈ సి సభ్యుడు సత్య సాయినాథ్ శర్మ ధ్వజం**

**కమలాపురం, మనసు లో మాట,(మే 17):** రాష్ట్రంలో పరిపాలన చేతగాని కూటమి ప్రభుత్వం ఆర్టీసీని ప్రైవేటుపరం చేయడానికి నిర్ణయించడం అసమర్ధ పాలనకు అద్దం పడుతోందని వైసిపి రాష్ట్ర ఎస్ ఈ సి సభ్యుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ధ్వజమెత్తారు. కమలాపురంలో ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో సంపద సృష్టించి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలుపుతానని ఊక దంపుడు మాటలు మాట్లాడి ప్రజల ఓట్లు కొల్లగొట్టి మోసపూరితంగా మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వ నాయకుల అసలు రంగు ఇప్పుడిప్పుడే బయట పడుతోందన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వపరంగా ఎంతగానో ఉపయోగపడే రోడ్డు రవాణా సంస్థను ప్రైవేట్ పరం చేయడానికి కూటమి - మిగతా వార్త 2లో



## శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

**శ్రీకాళహస్తి మే 18 (మనసులో మాట) :** రూ.2 కోట్ల 75 లక్షల వ్యయంతో నిర్మించిన శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్య ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు, అడిషనల్ ఎస్పీ రవి మనోహరాచారి సోమవారం ప్రారంభించారు. వీరిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు. ఆధునిక సదుపాయాలతో నిర్మించిన ఈ పోలీస్ స్టేషన్ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 2008లో ఈ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని, అనంతరం 2018లో శంకుస్థాపన చేసినట్లు గుర్తు చేశారు. - మిగతా వార్త 2లో



## మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాల కె. లోకేష్ కు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం

**పలమనేరు మే 18 (మనసులో మాట):** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ. అండ్ డీఎస్ విభాగపు హెచ్ ఓ డి కే లోకేష్ కు చెన్నైలోని ఎస్.ఆర్.ఎం యూనివర్సిటీ డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. కంప్యూటర్ సైన్స్ విభాగానికి సంబంధించిన డీప్ లర్నింగ్ అనే అంశంపై వీరు పరిశోధన చేసి సమర్పించిన పరిశోధన గ్రంథానికి ఈ డిగ్రీ ని - మిగతా వార్త 2లో



## శ్రీకాళహస్తి టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత

- మొదటి పేజీ తరువాయి గత ప్రభుత్వం ఒక్క ఇటుక రాయి కూడా నిర్మించిన పాపను పోలేదని తిరిగి తాము ప్రభుత్వంలోకి వచ్చిన అనంతరం ఈ పోలీస్ స్టేషన్ ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోనే ఇది ఐదవ పోలీస్ స్టేషన్ అని వెల్లడించారు. శ్రీకాళహస్తి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో భక్తుల రద్దీ, పట్టణ విస్తరణ దృష్ట్యా టూ టౌన్ పోలీస్ స్టేషన్ అవసరం ఎంతోకాలంగా ఉందని పేర్కొన్నారు. కొత్త స్టేషన్ ప్రారంభంతో శాంతిభద్రతల పరిరక్షణ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ఇంధనం పొదుపుపై వైసీపీ నాయకుల తీరును ఖండించారు. రాష్ట్రం దేశం మే కాకుండా ప్రపంచంలో ప్రతి దేశం యుద్ధం కారణంగా పొదుపు కార్యక్రమాలు చేపట్టాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై వైసిపి నాయకులు రాద్ధాంతం చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నర్సింహమూర్తి, సిఐలు నాగరాజు, ఇబ్రహీం, తిమ్మయ్య, ఎస్ఐలు బాలకృష్ణ, ఇమ్మానుయేల్ పోలీస్ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రైవేటీకరణ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేసినట్లేనన్నారు. 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా పాలన నిర్వహణ వీటి దృష్ట్యా సంపద సృష్టించి రాష్ట్రాన్ని అప్పుల పాలు అవ్వకుండా చేసి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపుతామని కూటమి ప్రభుత్వ నాయకులు ప్రకటించుకున్న హామీలు ఒక్కొక్కటిగా గాలిలో కలిపేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రోడ్డు రవాణా సంస్థ ఏర్పడినప్పటి నుంచి అది కేవలం ఒక ప్రభుత్వ కార్పొరేషన్ గా మాత్రమే ఉండేదని, అయితే మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రోడ్డు రవాణా సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసి నూతన అధ్యాయం సృష్టించి ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగులకు పూర్తి భరోసా కల్పించారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేతగానితనంతో పరిపాలన చేయలేక చేతులెత్తేసి ఆర్టీసీని ప్రైవేటుపరం చేస్తామని ప్రకటించడం చూస్తుంటే త్వరలో ఈ రాష్ట్రాన్ని కూడా తాకట్టు పెట్టడానికి కూడా వెనుకాడరేమోనన్న ఆలోచన కలుగుతోందన్నారు. పరిపాలన చేతకానప్పుడు స్వచ్ఛందంగా రాజనామా చేసి అసెంబ్లీని రద్దుచేసి ఎన్నికలకు వెళ్లాలని ఆయన సూచించారు. కూటమి ప్రభుత్వంలోని వారు రాష్ట్ర అభివృద్ధిని పక్కకు పెట్టి సంపాదనే ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తుండటం శోచనీయమన్నారు. ఈ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు ఒక రూపాయి అయినా సంపద సృష్టించాడా అని ఆయన ప్రశ్నించారు. ఆర్టీసీని ప్రైవేటుపరం చేసి డబ్బులు దండుకొని సొంత ఆస్తులు పెంచుకోవడానికి చేసుకునే ప్రయత్నమే తప్ప రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలన్న ఆకాంక్ష ఏ మాత్రం కూటమి ప్రభుత్వంలో పాలకులకు లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రికార్డ్ సృష్టిస్తే చంద్రబాబు నాయుడు పరిపాలన చేతకాక ఆర్టీసీని ప్రభుత్వం నుంచి తీసివేసి ప్రైవేటీకరణ చేయాలనే నిర్ణయం తీసుకొంటుడడం వారి అసమర్ధ రికార్డును వారే సృష్టించుకున్నట్లు ఉందన్నారు. రాష్ట్రంలో రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నప్పటికీ ధరలు అదుపు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏం మాత్రం చర్యలు తీసుకోకపోవడం కూడా ఈ అసమర్థ పాలనకు నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. ఆర్టీసీని ప్రైవేట్ పరం చేయాలనే ఆలోచన తక్షణమే విరమించుకొని, సంపద సృష్టించడానికి ఇతర మంచి మార్గాలను ఎన్నుకోవాలని కూటమి ప్రభుత్వ పాలకులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో పంచాయతి రాజ్ ఉపాధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, జిల్లా మండల వైసీపీ నాయకులు లక్ష్మిరెడ్డి, బాలకృష్ణ రెడ్డి, బాలగంగిరెడ్డి , మహేశ్వర్ రెడ్డి పుత్త ఆదినారాయణ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

# సామాన్యుల నడ్డి విరుస్తున్న కూటమి ప్రభుత్వం

- మొదటి పేజీ తరువాయి ప్రభుత్వంలో.. ఒకేసారి ప్రజలపై ఇంతటి భారం మోపడం దుర్మార్గమన్నారు.ధరల పెంపు ప్రభావం నేరుగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రంగా పడుతుంది,ప్రభుత్వం తక్షణమే స్పందించి పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలనీ డిమాండ్ చేశారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఇంధన ధరలు మండిపోతున్నాయన్నారు

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలను నియంత్రిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చి ఇప్పుడు మాట తప్పి డీజిల్, పెట్రోల్ రేట్లు పెంచి వేశాడని తెలిపారు.కూటమి ప్రభుత్వం వ్యాట్ పేరిట డీజిల్ కు 22.25% ,పెట్రోల్ కు 31% లెక్కన వసూలు చేస్తున్నారు.

ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ పైన వ్యాట్ కు అదనంగా లీటరుకు నాలుగు రూపాయల లెక్కన వసూలు చేస్తూ మరొక రూపాయి రోడ్ చెస్ పేరిట వసూలు చేస్తున్నారు

డీజిల్ ధర: మొన్నటివరకు లీటర్ డీజిల్ ధర ₹97.63 ఉండగా, ఒకేసారి ₹3.14 పెంచి, ప్రస్తుతం దానిని ₹100.77 కు చేర్చారన్నారు

పెట్రోల్ ధర: ఇప్పటికే లీటర్ పెట్రోల్ ధర ₹109.85 భారీగా ఉండగా, దానికి అదనంగా మళ్లీ ₹3.29 పెంచారు. దీనితో ప్రస్తుత పెట్రోల్ ధర ఏకంగా ₹113.14 కు చేరుకుందనీ తెలిపారు.ఇలాంటి రికార్డు స్థాయి ధరలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ లేవు. కేవలం మన ఆంధ్ర రాష్ట్రంలోనే ఇంత పెద్ద ఎత్తున రేట్లు పెంచి, పేద ప్రజలపై మోయలేని భారాన్ని మోపారని తెలిపారు.చంద్రబాబు గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇంధన ధరలపై ఎన్నో మాటలు చెప్పి,ఇప్పుడు మాత్రం "ఇది నా చేతుల్లో లేదు, కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం" అంటూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడన్నారు .

కూటమి ప్రభుత్వం ప్రజలపై అదనంగా మోపిన ₹3,391 కోట్ల భారీ భారాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి,పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్తున్న పొదుపు మంత్రం కేవలం పేద ప్రజలకే తప్ప ఆయన కుటుంబానికి వర్తించదు అని ఎద్దేవా చేశారు.చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి మోదీ దగ్గర నుంచి పొదుపు మంత్రం నేర్చుకున్నానని చెబుతూ, దానిని ఇతరుల చేత బలవంతంగా పాటించేలా చేస్తున్నాడన్నారు. కూటమి నాయకులు పెట్రోల్, డీజిల్, ను పొదుపు చేస్తున్నట్టుగా ఒక నాయకుడు తనకు రెండు వాహనాలు చాలని, మరొకరు మూడు చాలని అంటున్నారు

నిన్న కొన్ని అనుకూల మీడియా ఛానళ్లలో లోకేష్ బాబు కూడా కేవలం రెండు కార్ల కాన్వాయ్‌లోనే వెళుతున్నట్లు చూపించారు , అది సంతోషకరమే రెండు బండ్లలో ప్రయాణించే లోకేష్ బాబు గానీ, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి గానీ ఎక్కడికి వెళ్లాలన్నా ప్రత్యేక విమానాలు వాడుతున్నారు. మరి ఆ ఖర్చులకు తడిసి మోపెడవుతోంది కదా? ఇదెలా పొదుపు మంత్రం అవుతుంది?"అనే ప్రశ్నించారు.చంద్రబాబు పాటించే పొదుపు మంత్రం ప్రజలకు, పేదలకు మాత్రమే వర్తిస్తుంది కానీ ఆయనకు పవన్ కళ్యాణ్ కు లోకేష్ కు వర్తించదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు .

చంద్రబాబు ఇద్దరు పిల్లల కంటే ఎక్కువ మందిని కనాలని, మూడో బిడ్డ పుడితే రూ. 30 వేలు, నాలుగో బిడ్డ పుడితే రూ. 40 వేలు ఇస్తామని ప్రకటించాడు చంద్రబాబు ఒకే కొడుకు, ఆయన కొడుకు లోకేష్ కూడా ఒకే కొడుకు కన్నారు,సమాజానికి ఆదర్శంగా ఉండాలని చంద్రబాబు అనుకుంటే, ముందు తన కొడుకు, కోడలికి చెప్పి ముగ్గురు లేదా నలుగురు పిల్లలను కనమనాలి అన్నారు.

ప్రభుత్వం ఇస్తానన్న 30 వేలు, రూ. 40 వేల ప్రోత్సాహాలు తీసుకుని ఆదర్శంగా నిలవచ్చు కదా?" అన్నారు.మధ్యతరగతి, పేద కుటుంబాల ప్రజలు మాత్రం ఎక్కువ మంది పిల్లలను కనాలని కోరుతూ, తమ కుటుంబాల్లో మాత్రం ఒకరికే పరిమితం కావడం చంద్రబాబు ద్వంద్వ విధానానికి నిదర్శనమన్నారు.చంద్రబాబు ఆలోచనా విధానం, దూరదృష్టి అంతా పేదవాడిపై ప్రయోగాలు చేయడానికే తప్ప, తనకు వర్తింపజేసుకోవడానికి కాదన్నారు. చంద్రబాబు నాయుడు గతంలో తనకు ఉన్న దూరదృష్టితో సంపద పెంచుతాను, పెంచిన సంపదను పేదలకు పంచుతాను అని గొప్పలు చెప్పాడు కానీ ప్రస్తుత పరిస్థితి చూస్తే ఆయన సంపద పెంచనూ లేదు, పేదలకు పంచనూ లేదునీ తెలిపారు.ఇది మంచి ప్రభుత్వమా? లేక ముంచే ప్రభుత్వమా? అని ప్రజలు ఇప్పటికే చర్చించుకుంటున్నారన్నారు. రూ. 3,391 కోట్ల భారాన్ని ప్రజలపై వేయడం ఆషామాషీ వ్యవహారం కాదన్నారు . గతంలో ఉక్రెయిన్ యుద్ధం, కరోనా వంటి తీవ్ర సంక్షోభాలు, విపత్తులు వచ్చినప్పటికీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలపై భారం పడకుండా అండగా నిలిచారన్నారు. ప్రజలకు మంచి, సుపరిపాలన అందించాలనే ఆలోచనతోనే జగన్ ప్రభుత్వం పనిచేసిందన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం లాగా ప్రజలను ముంచే పరిపాలన సాగించలేదన్నారు. కూటమి ప్రభుత్వం దోపిడీ చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ప్రజల గురించి ఆలోచించే మనసు ఈ ప్రభుత్వానికి లేదు అందుకే ప్రజలందరూ మళ్లీ జగన్ మోహన్ రెడ్డి పరిపాలన రావాలని కోరుకుంటున్నారన్నారు.మెరుపు ధర్నా కార్యక్రమానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన ప్రజానికానికి,వైఎస్సార్ సీపీ నాయకులకు, కార్యకర్తలకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం లోని ఐదు మండలాల వైఎస్ఆర్సిపి కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అబద్దాన్ని అనర్గళంగా చెప్పడంలో కాకాని దిట్ట

- మొదటి పేజీ తరువాయి పట్టడం సాధారణ విషయం అన్న విషయం కూడా కాకానికి లేకపోవడం విచారకరమన్నారు. తమ నాయకుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కాలువ పనుల్లో ఎవరైనా అవినీతికి పాల్పడితే ఎంతటి వారినైనా క్షమించమని ముందే హెచ్చరించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. అబద్ధాలు చెప్పడం కాకానికి కొత్త ఏం కాదని గతంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి సింగపూర్లో కూడా ఆస్తులు ఉన్నాయని, దొంగ డాక్యుమెంట్లు సృష్టించి సోమిరెడ్డి కేసు పెట్టడంతో స్టేషన్లో కోట్లలో తనకు ఏమీ తెలియదని ఎవరో ఇస్తే తాను ఆ విధంగా చేశానని చెప్పడం బాధాకరమన్నారు. టిడిపిది అభివృద్ధి అయితే కాకానిది దుర్బుద్ధి అని ఆయన తెలిపారు. ఆరు నెలల క్రితం చేసిన పనులకు ఇంతవరకు బిల్లులు కాలేదన్న విషయాన్ని కాకాని ఇరిగేషన్ అధికారులు అడిగిన చెబుతారని ఆయన తెలిపారు. తొలుత బ్రహ్మ దేవం సాగినట్టు సంఘం అధ్యక్షులు ఆలూరు విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ జంగాల కండ్రిగ వద్ద వరకవి పూడి, పిడత పోలూరు, వరిగొండ చెరువులకు వెళ్లే కాలువలు ఉన్నాయన్నారు. గత సీజన్ సెప్టెంబర్ లో కాలువలను తవ్వడం జరిగిందని, అయితే నేటికీ వాటికి సంబంధించి బిల్లులు కాలేదన్నారు. ప్రస్తుతం కాలువలు పారుదల లేనందువలన అలాగే గడ్డి పట్టి పోవడం సాధారణ విషయమేనన్నారు. ఈ కాలువలు కింద రెండో పంట వేయడం సాధ్యం కాదని రైతులు చెప్పడంతో ఈ కాలవులను మరమ్మతులు చేయలేకపోయామన్నారు. తిరిగి సీజన్ సెప్టెంబర్ లో ప్రారంభం అవుతుందని అప్పుడు కాలువలను తవ్వడం వల్ల ఆ సీజన్లో రైతులు వేసిన పంట భూములకు సాగునీరు సాఫీగా అందుతుందన్నారు. రైతులకు సేవ చేయడంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముందు వరుసలో ఉంటారని ఆయన గుర్తు చేశారు. కాలువల విషయం వాటి టెండర్ల విషయం బిల్లుల విషయం తమను అడిగిన, గోవర్ధన్ రెడ్డి ఇరిగేషన్ అధికారులను అడిగిన పూర్తి సమాచారం అందుతుందని పూర్తి సమాచారం లేకుండానే సోమిరెడ్డి పై అబద్దాలు చెప్పడం మానుకోవాలని ఆయన కోరారు. పెడతా పోలూరు సాగునీటి సంఘం అధ్యక్షులు సురేష్ రెడ్డి మాట్లాడుతూ ఆరు నెలల క్రితం చేసిన పనులకు నేటి వరకు బిల్లులు రాక అవస్థలు పడుతున్నామని ఈ విషయం గోవర్ధన్ రెడ్డికి తెలియకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో పంటపాలెం పైనాపురం సాగునీటి సంఘం అధ్యక్షులు మునుకూరు మురళీధర్ రెడ్డి, మునునూరు రామ్మోహన్ రెడ్డి, పిడత పోలూరు నాయకులు దండు శ్రీనివాసులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాల కె. లోకేష్ కు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం

- మొదటి పేజీ తరువాయి ప్రధానం చేసినట్లు వారు తెలిపారు. లోకేష్ మూడు సంవత్సరాలు పరిశోధన చేసి ఈ సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారని ఎం రవీంద్రబాబు తెలిపారు. లోకేష్ గత 15 సంవత్సరాలుగా కళాశాలలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారని వీరికి డాక్టరేట్ డిగ్రీ అవార్డు అయినందుకు కరస్పాండెంట్ డాక్టర్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం.ఆర్ సునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ఇతర విభాగ అధిపతులు, అధ్యాపకులు వీరిని అభినందించారు.




## పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా వైసిపి నాయకుల నిరసన

**శ్రీకాళహస్తి మే 18 (మనసులో మాట) :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాళహస్తి ఆర్డీఓ కార్యాలయం వద్ద సోమవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైసీపీ నాయకురాలు బియ్యపు పవిత్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరల ప్రభావంతో నిత్యావసర సరుకుల ధరలు కూడా పెరిగి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇంధన ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారికి అందజేశారు. ఇదే సమయంలో వైసీపీ పార్టీకి సంబంధించిన బ్యానర్లు తొలగించారని ఆరోపిస్తూ మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పార్టీ కార్యక్రమాలకు ఆటంకం కలిగించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కంటా ఉదయ్, విజయ్ కుమార్, ముని కృష్ణారెడ్డి, సూరవరం సురేష్, ఖాదర్ బాషా, శంకర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రక్తపోటు దినోత్సవం సందర్భంగా చెన్నూరు పోలీసులు కు వైద్య పరీక్షలు



**చెన్నూరు, మే,18,** ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా సోమవారం చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వినయ్ కుమార్ రెడ్డి వైద్యసిబ్బంది తోకలిసి చెన్నూరుపోలీస్ స్టేషన్ లో సిఐ ఎస్ కె చాంద్ భాషా.పోలీసులకురక్తపోటుమరియుబీపి షుగర్ఇతరపరీక్షలునిర్వంచారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ. కిరణ్ మోహన్ రావు.సిబ్బందికి వైద్యపరీక్షలునిర్వంచారు. ఈసందర్భంగాడాక్టరు.వినయకుమర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ప్రాకారం అన్ని ప్రభుత్వ శాఖల లో ఉద్యోగులు కు వైద్యపరీక్షలు నిర్వహిస్తూ న్నామని తెలిపారు. 17నుంచి23వరుకునిర్వహిస్తామనిచెప్పారు. పోలీస్ సిబ్బంది అందరికీ పరీక్షలు నిర్వహించడం జరిగింది అన్నారు, కార్యక్రమంలో సుపర్ వైజర్. సుబ్బరామయ్య హెచ్ ఎం వెంకట సుబ్బయ్య వైద్యసిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# పెట్రోల్ రేటు పెంపు పై వైసీపీ శ్రేణులు పోరుబాట

## మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతి పత్రం



**సూళ్లూరుపేట( మనసులో మాట ) మే 18:** సూళ్లూరుపేట నియోజకవర్గం లో పెట్రోలు రేటు పెంపుకు నిరసనగా వైయస్ఆర్సిపి మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించి, సూళ్లూరుపేట ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న రాష్ట్రంలో ఒక్క సంక్షేమ పథకం అమలు చేసిన ఆనవాలే లేవని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఐదు సంవత్సరాలకు గాను చేసిన అప్పు 3.3 లక్షల కోట్లు అయితే, ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలకె 3,56,455 లక్షల కోట్లు అప్పు చేశారని, ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మరో శ్రీలంకగా మారిందని చెబుతూ, రాష్ట్రంలో ఉమ్మడి కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంపద సృష్టిస్తానని అదే సంపద రాష్ట్ర ప్రజలకు పంచి పెడతానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన వ్యాఖ్యలు ఏమయ్యా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, పక్క రాష్ట్రంలో 103 రు పెట్రోల్ రేటు ఉంటే మన రాష్ట్రంలో 113 రు పెట్రోల్ రేటు ఉందని, పెట్రోల్ రేటు తగ్గించి ప్రజలపై పడుతున్న భారాన్ని తగ్గించాలని, రాష్ట్రంలో రోజుకి డీజిల్ పై 3 కోట్లు, పెట్రోల్ పై 6 కోట్లు భారం ప్రజలపై పడుతుందని, గత ప్రభుత్వ హయాంలో పెరిగిన పెట్రోల్ డీజిల్ రేట్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ సెల్ఫీలు తీసుకున్నారని, ప్రస్తుతం పెట్రోల్ డీజిల్ పై రేట్లు పెరిగి సామాన్య ప్రజలపై భారం పడుతున్న ఎందుకు స్పందించడం లేదని కిలివేటి సంజీవయ్య తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి జరగకపోగా ఎన్నో అక్రమాలు, అన్యాయాలు, దోపిడీలు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ప్రజలే చంద్రబాబు నాయుడుకి 2029 లో తగిన గుణపాఠం చెబుతారని కిలివేటి సంజీవయ్య తెలిపారు. పై కార్యక్రమంలో అల్లూరు అనిల్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, రాహుల్ రెడ్డి, అర్ముగం, జెట్టి వేణు యాదవ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

# చింతలపల్లిలో ఆంజనేయస్వామి మాన్యం భూమి ఆన్‌లైన్ నమోదుపై గ్రామస్థుల ఆగ్రహం

## దేవుడి భూమిని ప్రైవేటు వ్యక్తుల పేర్లపై నమోదు చేశారని ఆరోపణ

## ఆర్డీఓ, ఎంఆర్‌వోలకు గ్రామస్థుల వినతిపత్రం

## అక్రమ నమోదులు తొలగించి భూమిని దేవాలయానికి అప్పగించాలని డిమాండ్



**ధర్మవరం, మే 18 (మనసులో మాట)** ధర్మవరం మండల పరిధిలోని చింతలపల్లి పంచాయతీలో ఉన్న ఆంజనేయస్వామి మాన్యం (దేవుడి) భూమి కొంతమంది వ్యక్తుల పేరిట ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదవడంపై గ్రామస్థులు, స్థానిక నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో చింతలపల్లి మహేష్ చౌదరి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఆర్డీఓ, ఎంఆర్‌వోలను కలిసి వినతిపత్రం సమర్పించారు.

గ్రామస్థుల కథనం ప్రకారం, చింతలపల్లి పంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 253లో ఆంజనేయస్వామి మాన్యానికి చెందిన భూమి ఉంది. అయితే ఆ భూమిని పట్టణానికి చెందిన చింతా రామలక్ష్మి, గుండా సుబ్బలక్ష్మి పేర్లపై అక్రమంగా ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదు చేసినట్లు వారు ఆరోపించారు.

దేవుడికి చెందిన మాన్యం భూమిని ప్రైవేటు వ్యక్తుల పేర్లపై ఎలా నమోదు చేస్తారని గ్రామస్థులు అధికారులను ప్రశ్నించారు. ఆన్‌లైన్ రికార్డుల్లో నమోదైన పేర్లను తక్షణమే తొలగించి, భూమిని తిరిగి దేవాలయ ఆస్తిగా నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ, దేవాలయ మాన్యం భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అక్రమంగా నమోదైన పేర్లను వెంటనే రద్దు చేసి, ఆ భూమి తిరిగి ఆంజనేయస్వామి దేవాలయానికి చెందేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో దేవాలయ పూజారి, చింతలపల్లి గ్రామస్థులు, పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ - మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు మే 18 ( మనసులో మాట ) :**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా భారీ ధర్నా కార్యక్రమాన్ని పలమనేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడ నిర్వహించి ముందుగా పలమనేరు సిల్క్ ఫామ్ వద్ద నుండి ప్రారంభమైన ర్యాలీగా బయలుదేరి పలమనేరు పట్టణ ఆర్డీవో కార్యాలయం వరకు చేరుకొని అధికారులకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు మాజీ ఎమ్మెల్యే.వెంకటే గౌడ మాట్లాడుతూ... ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ప్రభుత్వం, ఇప్పుడు ప్రజలపై మరింత భారం మోపుతూ 'బాదుడే బాదుడు' పాలనకొనసాగిస్తోందని.రాష్ట్రంలో అధిక వ్యాట్ కారణంగా దేశంలోనే అత్యధికంగా ఇంధన ధరలు నమోదవుతున్నాయని, దీంతో సాధారణ ప్రజలు, రైతులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో లీటర్ పెట్రోల్ ధర రూ.113.62, డీజిల్ ధర రూ.101.24కి చేరగా, దేశంలోనే అత్యధిక వ్యాట్ కారణంగా ప్రజలపై భారీ భారం పడుతోంది. పెరిగిన ధరలతో రాష్ట్ర ప్రజలపై ఏడాదికి సుమారు రూ.3,391 కోట్ల అదనపు భారం పడనుందని, గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అమలు చేసి సంక్షేమ పథకాలను రద్దు చేసి, ఇప్పుడు ఇంధన ధరల పెంపుతో ప్రజల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. వ్యాట్ తగ్గిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించిన చంద్రబాబు, నారా లోకేష్ ఇప్పుడు ఆ హామీలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం ప్రజలను మోసం చేసినట్టేనని. పెట్రోల్, డిజిల్ పై వ్యాట్ అదనపు సెస్‌లను తగ్గించి ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాని తెలిపారు..ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగిందన్నారు

# జయకుమార్ గౌడ్ మృతి బాధాకరం

**మాజీ సర్పంచ్ మృతికి ఎమ్మెల్యే దంపతుల నివాళి - కుటుంబీకులను ఓదార్చి... అండగా ఉంటామని భరోసా కల్పించిన ఎమ్మెల్యే**



**పలమనేరు మే 18( మనసులో మాట) :**తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు మరియు బైరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బీఎస్ జయకుమార్ గౌడ్ మృతి బాధాకరమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులైన జయకుమార్ గౌడ్ ఆదివారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందారు. దీంతో సోమవారం ఎమ్మెల్యే తన సతీమణి రేణుకా రెడ్డితో కలసి జయకుమార్ గౌడ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. బైరెడ్డిపల్లి మండల రాజకీయాలల్లో జయకుమార్ గౌడ్ సేవలు మరువలేనివని ఆయన లేని లోటు పూడ్చలేనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంతాప కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టిలతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు..

# పలమనేరు లో మెడికల్ షాపులు బంద్



పలమనేరు మే 18( మనసులో మాట ): అఖిలభారత కెమిస్ట్రీల సమైక్య ఆల్ ఇండియా సమ్మె లో భాగంగా ఈ నెల 20వ తేదీ బుధవారం పలమనేరు పట్టణంలో ఉన్న 70 మెడికల్ షాపులు సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాపు అధ్యక్షులు నరేష్ బాబు, కార్యదర్శి బాబు నాయుడు, కోశాధికారి రాజప్ప శెట్టి, కిరణ్ మాట్లాడుతూ... ఆన్లైన్లో మందుల అమ్మకాలను నిలిపివేయాలి. కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్ లను నిలిపివేయాలి. నకిలీ మందుల అమ్మకాలను నివారించాలి. అందువలన పట్టణ ప్రజలు తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం పలమనేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ... మెడికల్ షాప్ యజమానులు ఎవరైనా అనాధలు చనిపోతే ఒక ఫ్రీజర్ బాక్స్ సహాయం చేయాలని కోరగా అందుకు మెడికల్ షాప్ యజమానులందరూ సానుకూలంగా స్పందించారు. ఇలాంటి మంచి కార్యక్రమానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ షాప్ యజమానులందరూ పాల్గొన్నారు.

# దేశవ్యాప్త బంద్ ను జయప్రదం చేయాలి

**మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు సుభాన్**



**గూడూరు ( మనసులో మాట ) మే 18:** ఆన్లైన్ మందులు విక్రయాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 20 వ తేదీన దేశవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చిన కార్యక్రమంలో భాగంగా గూడూరులో జరగనున్న బంద్ ను విజయవంతం చేయాలని గూడూరు డివిజన్ మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె సుభాన్ పిలుపునిచ్చారు. సోమవారం గూడూరు పట్టణం సొసైటీ ఓ అపార్ట్మెంట్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరోనాలో కూడా ప్రాణాలు అడ్డుపెట్టి 24 గంటలు మందుల షాపులను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. అలాకాకుండా ఆన్లైన్ విధానంలో డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా డోర్ డెలివరీ చేయడం వల్ల చిన్న,చితక మెడికల్ షాప్ నిర్వహించుకునే యజమానులు వీధిన పడుతున్నారని తెలిపారు. అద్దె రూము తీసుకుని అర్హత గల కెమిస్ట్ లతో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెడికల్ షాపు నిర్వహించుకోవాలంటే ఖర్చుతో కూడిన పని అయినందువల్ల ఈ ఆన్లైన్ విధానం అందరికీ నష్టం కలిగిస్తుంది అని తెలిపారు. అందువల్ల ఆన్లైన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 20వ తేదీన గూడూరులో జరుగు బంద్ కు అందరూ మెడికల్ షాప్ నిర్వాహకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 20వ తేదీ అనగా బుధవారం గూడూరు పట్టణం టవర్ క్లాక్ నుండి నిరసన ర్యాలీగా బయలుదేరి ఆర్డీవోకు వినతిపత్రం అందిస్తామని దుకాణదారులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గూడూరు డివిజన్ మెడికల్ షాప్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు జి మురళి యాదవ్, ఎం దయాకర్ యాదవ్ ,కృష్ణ ప్రసాద్, ఎస్కే సందాని భాష, సిహెచ్ వెంకటేశ్వర్లు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లిని దర్శించుకున్న డి.ఎస్.పి



పలమనేరు మే 18( మనసులో మాట) : పట్టణ సమీపంలోని గంటవూరు బీసీ కాలనీలో వెలసి ఉండు శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానం నందు సోమవారం ఉదయం పలమనేరు డి.ఎస్.పి దేగల ప్రభాకర్ దంపతులు గంగమ్మ తల్లిని దర్శించుకోవడానికి రావడంతో శ్రీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మురుగన్ వారికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు గంగమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం డిఎస్పి దంపతులకు శాలువాలు కప్పి , పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం పక్కనే ఉన్న ముత్యాలమ్మ తల్లిని కూడా దర్శించుకున్నారు. అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. అనంతరం డిఎస్పి దేగల ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ.... గంగమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గంగమ్మ గుడి వద్ద పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటవూరు ఈ కాలనీ ఉన్న తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ డాక్టర్ మురుగన్,పలమనేరు గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్, తోపాటు తదితరులు పాల్గొన్నారు.




# వేసవికాలంలో అప్రమత్తంగా ఉండాలి

**నెల్లూరు జిల్లా బ్యూరో ( మనసులో మాట )మే 18:** వేసవికాలంలో ప్రతి ఒక్కరూ వడగాలపులకు కులకు అక్రమంగా ఉండాలని ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కోరారు. సోమవారం నెల్లూరు పట్టణంలోని వేసవికాలంలో వచ్చే సీజన్లో వ్యాధుల కు గురికాకుండా ముందస్తు చర్యలో భాగంగా హోమియో మందులను పంపిణీ చేశారు. వేసవికాలంలో ముఖ్యంగా చికెన్ ఫాక్స్ అమ్మవారు ఇలాంటి వ్యాధులు వచ్చి, వేసవి తాపానికి లోనై ప్రజలు ఇబ్బందులు పడుతున్న దృశ్య అవి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ఉపశమనానికి ఈ హోమియో మందులను అందిస్తున్నట్లు లీలా మోహన్ కృష్ణ తెలిపారు. ఆ ప్రాంతంలోని నిరుపేదలకు హోమియో మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ కార్యదర్శి ఎం విజయలక్ష్మి పరమేశ్వరీ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

# అభ్యంతరాలు తెలపండి..

**మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య**



ధర్మవరం మే 18 (మనసులో మాట) ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ మున్సిపాలిటీలోని 40 వార్డులను 48 వార్డులుగా పెంచడం జరిగిందని కమిషనర్ వెంకటరమణయ్య తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ పెంచిన వార్డుల జాబితాను పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, షాప్ రిజిస్ట్రార్లు, వాడు సచివాలయాల్లో ప్రదర్శించడం జరిగిందని తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే, తగిన సలహాలు సూచనలు ఇవ్వదలుచుకునేవారు మే 24వ తేదీలోపు లిఖితః పూర్వకంగా తెలియజేయాలని తెలిపారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



**చెన్నూరు, మనసులో మాట, మే,18,** అలంఖాన్ పల్లి సర్కిల్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని సోమవారం చెన్నూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చెన్నూరు పోలీసులు కథనం ప్రకారం వయసు 25 నుండి 35 సంవత్సరాలు కలిగి వుంది నీలం రంగు టి షర్ట్ జీన్స్ ప్యాంట్ ధరించి కుడి చేతి మీద కుడి మణికట్టు మీద ఎడమ చేతి మీద పచ్చ బొట్టు వ్రాయబడి వున్నది. మరణానికి గల కరణములు తెలియాల్సి వున్నది. కేసు రిజిస్టర్ చేసి విచారణ జరుపుతున్నారు పోలీసులు తెలిపారు.

